శ్రీసీతారామసహాయం.

స్త్రీపురుషనీతిసంగ్రహము.

అనునీగ్రంథము-

సర్వజనులకు నత్యంతోపయోగమగునటుల

తునిపట్టణంబున వెలసియున్న

కేటు శ్రీపెద్దాపురంసమస్థానాధిపతులున్ను-ప్రస్తుతం శ్రీ రాజామీవారు

వారున్ను అయిన

శ్రీరాజావత్సవాయ వేంకటసింహాద్రిజగపతిరా

జబహద్దరుగారిచే రచియింపంబడి


స్వకీయ

శ్రీసీతారామనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపించిప్రచురింపంబడియె.

తే ౧౫ ది డిశంబరు ౧౯౧౦ సం॥రం

ప్రింటరు, శ్రీరంగం సీతారామయ్య





శ్రీసీతారామాయనమః॥

శ్రీపార్వత్యైనమశ్శివాయనమః॥

శ్రీవిఘ్నేశ్వరాయనమః॥

స్త్రీపురుషనీతిసంగ్రహము॥

యోగ్యతగల పతివ్రతయయియుండియు, నొప్పుకొననిదియైన పరుని నొకస్త్రీభార్యనునిర్బంధనచేసి, పొందగోరినయాపాపాత్మునుజాధము సుమహారౌరవాదినరకములయందు మరుగుచున్నచమురులోపడవేయుటయు, కొండలమీదనుండిక్రిందికినధోముఖముగబడద్రోయుటయు,నినుపగల చేతసుదంచుచు, నగ్నిమయమ్మైన కాలినయినుపబొమ్మలను కౌగలింపఁజేయుచు, కాలినయినపగుండ్లచేత గొట్టుచు, కాలినయినుపశూలంబులచే గుచ్చుచు, నాయుధశస్త్రాస్త్రములచే ఖండించుచు, నీమొదలయినయనేకతర్జనాది బాధలను లెక్కలేనియనేకవత్సరములు పొందించుటయేగాక యనేకజన్మములువానిసిరిసంపత్తులనునశింపజేయును॥

ఒకనిభార్యను సంహారఘాతచేసి, విడదీసినపాపాత్ముడుమహారౌరవాదినరకములనుపొందును తనభార్యను పరపురుషుడు పొందినదనకెట్లిబ్బందిగపుంచుకోమరియొకనిభార్యను తానుపొందిన వానికినట్లేయుండునని ప్రతిమనుజుడు నాలోచించుకొనతగినదయ్యేయున్నది,అట్లొకనిభార్యనువిడదీ తానుపొందినప్పుడట్లువిడదీసిన దానిభర్త తనభార్యతో పొందినను,తాను రస్త్రీగమనము చేయుచుండే మరియొకపురుషునితో తనభార్యయుకా॥ గాదేక్రమమునుపట్టజాలక జారత్వమవలంబించినను,తానుసిగ్గుతో బుద్ధి ంచుకొనియేమియుజేయలేకయేడ్చుచునూరకొనవలసివచ్చునుగానియేమియుచేయలేడుతనపిల్లలున్ను జారత్వముతో సంచరించుచున్నను తానేమియుననలేకయూరుకొనవలసియేవచ్చును-

పరకాంతతోడదానిభర్తనువంచనజేసిపొందినగాని పరస్త్రీని వం నపుంసకుని ఁటిసు చిదానిభర్తతోపొందినగాని యాదుష్టునిపట్టుకొని యతివేగముననంధకమిస్రనరకమునబడవేసి,యినపగదలు మొదలయినవాటితోను దండించ

ము తీక్ష్ణములగు యమకింకరులు ... దాలతో కొట్టుచు, అగ్నిమయములైయున్న కాగి
నయినుము బొమ్మలను కౌగిలి ఇపచేయుచు ... యమ ... ములచేత డించ
పసీ మొదలయిన యనేక బాధలను పొందింపజేతురు.

పరస్త్రీగమనవిషయలక్షణము.

శ్లో॥ త్రిరాత్రియం నిరాహారస్సుఖసతి। ... ప్రాయుగిసా ... పురాణ ... ల ... చా
... త్రింబగు ... యు ... తిరిలుతము ... ప ... ॥

టీ॥ శిష్టుని ... భార్య రాజభార్య - మిత్రుని భార్య - మామగారి భార్య
... గురుభార్య ... లుతము ... తా ... వలచివచ్చి, ... ఘోరతరగతి వారు.

... పరస్త్రీపురుషులు మదనాతురులై ... లేకుండ ... వాపివర్తనలు
... విడచి పశుపక్ష్యాదులవలె ... లపొందుదురో అట్టి
వారిని యమలోకంబున ... మహా ... వారి ... కి ... లు ... పొంది ... చితిత్తున్న
... సపగడలతో మొత్తుచు మరి ... మురులో ... పడవేయుచు ... రు
... తో కొట్టుచు నగ్నిమయములైన కాలినయినుము ... బొమ్మలను కౌగలింపచే
యుచు యమకింకరులు బాధలనుపొందింతురు॥

స్వజాతిలోపలనె యొక్క భార్యను పొందిన వారు ... ఇంతటి ... నరక
... యొకక్కు వజాతిస్త్రీతో పొందినవారు ... మహా ... దనరకంబు
లలంపుకొని ... బాధలనుపొందుదురు॥

బ్రాహ్మణక్షత్రియవైశ్యుల్లో నెవడు ... పరస్త్రీతో ... సంగమము చే
యుచు ... చారములు విడచి ... లేని ... పశువులవలె సంచరించు
చుయుండును, బ్రాహ్మణుడేనియు, క్షత్రియుడేనియు, వైశ్యుడేనియు
శూద్రుడేనియు ఛండాలస్త్రీ మొదలయిన ముట్టుకొనరాని పొందరానివార
తో సంగమము చేయుచునాయా జాతుల పరిరక్షణమైన సుచ్యాచారంబులు
విడచిపశువుంబోలి సంచరించెనేని యతండు ... నరకంబును పొందిటీ
... యమకింకరులు కొరడాలతో కొట్టుచు మూయవిణ్మూత్రలాలాశ్లేష్మము
... మాడుకొనియున్న పూర్ణాసముద్రమందు ద్రోయంబడి యతిభయం
... [illegible] ... లుభుజించుచుండును॥

శ్లో॥ దా ... [illegible] ... తివాంతి వేశ్యాధ ... దికి ... ఆయుష్యం విధవా ...

హంతిసర్వంహంతిపరాంగనా॥

టీ॥దాసీసంగమముమానముసుపోగొట్టు - వేశ్యాసంగమము ధనమ లనుపోగొట్టును-విధవాసంగమమాయువృనుక్షీణింపఁజేయును- పరాంగనాసంగమమువలనసమస్తమునునశించును॥

ఉ॥మక్కువఁజెందనిదిమంచివిసుఖంబుగఁగొంచువెర్రిచేగ్రుక్కున సారకాంతలకుగన్నెరికంబులరించుకురక్కటా। చెక్కిటముద్దుపెట్టుకొనఁ గంతసఁజేరముఖంబుద్రిప్పుదా।రక్కనుచన్నుబొందనుకరంబులనానినఁ గానుపోలిరకా। చిక్కకరంతుసేయుతమచిత్తజు బాధకు తాళలేకబల్ చిక్కి చేతపైగానినశీక్రిమెతన్నాగ్రహింపుచున్। కక్కసబవ్వళింపముఖమద్దము మోమున్నానిగమిసౌఖ్యమూ। నెక్కుడుదంపుగనుదక ఏంచుక చేఫలంబగాదుగా॥

టీ॥మక్కువచేతనుగాదరిదిమంచి సుఖమనుకొనుచు వెర్రిచేతలొంవ పడిభోగవువాళ్ళకుకన్నెరికములఁబెటుకు. చెక్కిటముద్దుపెట్టుకొనబోయి నదగ్గకుచేరకముఖముద్రిప్పివేయు దుర్బు కుచములమీద చెయ్యివేసినసరకుండుదురు కాముకులుగాంభుపోతే చిక్కకుండాయల్లరచేయుదురు మదబాధకు తాళలేక చిక్కులచేతకానిపడినట్టయితే కాళ్ళతోతన్నితోసివేయుదురుబుద్ధిరింపక పక్కకునుపడినట్టయితెముఖముముడుచుకుంతురుగనుకయింతవలనయేమిసౌఖ్యమున్నది, ముక్కువదంతుగాగాని చూడ ఫలమింతైనలేదు।

ఉ॥ నాకుగుణంబులేకను మనంబునదైవముగొల్వలేకనే। లంజకులవారకాంతలకులోలుడనైపలకాంతమానినున్, జేకొనివారకామినులవెంటంజేరిధనంబునీతిగా। గాకలిపాని పొందులిక నెన్నటికిన్ దరసిల్లదైవమా॥

టీ॥ నాకుగుణములేక మనస్సుచేతదైవమునుకొలువలేకనేనులంజలవారిదగ్గిరకుపోయి లోలుడనైభార్యతోపొందుమానివేసిభోగంవాళ్లదగ్గిరకుపోయి చెడిపోతినిగాననాకు యికాకలిపానులయొక్క పొందులికనెన్నటికినివద్దురదైవమా॥

చ॥ఉలిమిరిచెట్టుపళ్లురసముకిరలిచప్పిడికొట్టిముక్కలు। న్నలినపుకోకలున్నలకమంచపుకుక్కలజీకటిళ్లలో। నలదినరోతవస్సునొకనాటిసు

ఖంబునకోటిదుఃఖముల్ । వలగొనువారకామినులపజ్జలక్కు పదివేలదండ
ములన్ ॥

టీ॥ ఉలిమిరిచెట్టుపళ్లున్ను, రసపుకీలిన్నీ చప్పిడిరొట్టెముక్కలున్ను, సులకమంచపుడుకులున్ను చీకటిన్నున్ను సుఖరోగములుతగిలి యీబాధలుపడడమున్ను వకనాటిసుఖమునకై సరమెల్లకాలము బాధలనుపొందడమునకు కారణమైనదిగనుక దగాలుచేసేభోగంవాళ్లయొక్క పజ్జలకుపది వేల దండములు ॥

శ్లో॥ దర్శనాచ్చిత్తవైకల్యం స్పర్శనాత్తుధనక్షయః । సంభోగాత్కి
ల్బిషంపణ్యస్త్రీణాంప్రత్యక్షరాక్షసం ॥

టీ॥ వారాంగనలయొక్క దర్శనమువలనమనస్సుకువికలముపుట్టును- ముట్టుకొనినధనక్షయమగును, సంభోగించినందువలనపాతకముసంభవించును-అందువలనవేశ్యస్త్రీలుప్రత్యక్షరాక్షసులనితాత్పర్యము ॥

ఋతుమతితోవున్నస్త్రీతోగాని- గర్భిణితోవున్నస్త్రీతోగాని- సంగమముచేసినయెడలను- బ్రహ్మహత్య- స్త్రీహత్య. శిశుహత్యాదిదోషములనుపొందిమహాఘోరవాదినరకములనుపొందును

కామముచేత స్త్రీపురుషులు పశుపక్షిమృగాదులతో నెవరు సంగమముచేయుదురో వారిని నరకమునందుపట్టుకుని వజ్రములతో సమానమైన ముళ్ళతోనున్నఘనతరమైనశాల్మలీవృక్షములయొక్క మానులకు విరచికట్టి యెల్లప్పుడున్నూదంచుచుండగనేక బాధలనుబొందుచుందురు ॥

ఎండకేదోషములేకున్ననుయింట్లో జాగ్రతపెట్టినయెడలనేకుకయు ముట్టుకోనేరదు - అకుండేవీధుల్లోనుందినక్లైతే ఒకక ముట్టుకొనుటకు యభ్యంతరమునుండదుగనుకస్త్రీకిఘోషాలేకున్న మహాపతివ్రతలకు హాబలవంతచెరలవల్లను బాధింపబడుచున్నారుగనుకస్త్రీలకు ఘోషాముఖ్యమవశ్యమైయున్నది-

తనయొక్కభార్యకెడలవివాహమయినరోజు మొదలుకొని మక్కలితాయిదాగానుకడునదవులోనుజాగ్రతపెట్టియుంచవలెనుగాని - పేవకత నెత్తిమీదకెక్కించుకొనగూడదు - అలాయెక్కించుకొనువాడు చెడిపోవును- కొంతక [illegible] మైనాగాకుండవివాహమయిన మొదటికాలములోను

బొబ్బిగా నెత్తిమీదకు నెక్కించుకొనగూడదు- భార్యనాలాఖాయిదాగా సదపుతో జాగ్రతబెట్టుకొనిదుష్టస్త్రీలనుసహాదగ్గరకురాకుండాచేసిసౌఖ్యమయిన నడతగలిగినవారలైతేతనయందువిశ్వాసముగల నమ్మికమైనస్త్రీలనుదగ్గరయుంచికాపాడుకొనవలెను దుష్టబుద్ధి, దుష్టనడతగల దుష్టస్త్రీలనుదగ్గరకుచేరనియ్యకూడదు, తనస్త్రీలుండేస్థలమునకు పురుషులను మసలనియ్యకూడదు- తనయందువిశ్వాసముగలవారలైయున్ననమ్మికమయినవారలనుమాత్రమేవిద్యమైనపనిపాటలున్నపక్షమందు వెళ్లనియ్యవలసినదేగాని పనిపాటలులేనిదే వారలనయినను పదేపదే వెళ్లనియ్యకూడదు- దుష్టబుద్ధియు దుష్టనడతయు నసౌభాగ్యతయుగల మగవారలను తనవంకవారలయిననూగాని, భార్యవంకవారలయిననూగాని- తనకెంతసన్నిహితబంధువులయినప్పటికి వెళ్లనియ్యకూడదు, భార్యనుపుట్టింటనుగాని, యెంతసన్నిహితబంధుత్వమున్నను కావలసినవారియిండ్లలోగాని చాలాకాలముంచకూడదు భార్యకతిగాచనువియ్యకూడదు. సమయాసమయములనుపట్టి ప్రీతియున్నుజేయుచుండవలయును, భర్తసౌభాగ్యతగలపతివ్రతైనభార్యయెడలనతిప్రీతితోనర్ధప్రాణములతోసమానముగాచూచుకోవలెను తల్లితండ్రితోడూసమస్తంవదిలివేసి తననేదిక్కని నమ్మియున్న పతివ్రతయయినతనకు సౌభాగ్యురాలగుభార్యనాలాగధర్మప్రాణముగా చూచుకొననియెడల యాపాపాత్మకాధముడు, స్త్రీహత్య, శిశుహత్య, బ్రహ్మహత్య, గోహత్యాది పాతకములనుపొంది మహారౌరవాదినరకములయందు బాధలను పొందుచుండడమేగాకననేకజన్మములయందుశిరిసంపత్తులునశించును- భార్యదగ్గరరంకుతనముమాత్రము లేకుండ తదితరమైనలోటులెన్నిదోషములున్నను భర్తమందలించుచుంటు జాగ్రతపెట్టుకొనవలెను గాని విడిచిపెట్టకూడదు- భార్యయెడలరంకుతనముంటేమాత్రము తప్పకుండవిడిచిపెట్టవలెనుగానియెప్పుడునుహానిచేయకూడదు - అలాహాని చేసేనేని స్త్రీహత్యసంభవించిమహారౌరవాదినరకబాధలనుపొందును - తల్లియును- తోబుట్టువునువాళ్లయొక్క-యీమ్మర్కాల చేతనుచెప్పేమాటలనునమ్మి నిజానిజములుకనుగొనకుండభార్యనిబ్బందులు పెట్టినపాపాత్ముడు మహారౌరవాదినరకంబులయందు పెక్కుబాధలనుపొందును-

శ్లో॥ వివాదశీలాం స్వయమర్థచోరిణీం పరానుకూలాం పరహాస్యవర్తి
షిణీం। అగ్రాశనీమన్యగృహప్రవాసినీం త్యజంతి భార్యాం దశపుత్రమా
తరం॥

టీ॥ జగడమాడుస్వభావముగలదానిని, తనయింటిసొమ్ము దొంగిలించు
దానిని, పరులకనుకూలమైనదానిని, పరపురుషులతో సంభాషించుచు ప
రిహాస్యములాడెడుదానిని, పెనిమిటికి పెట్టకుండ అన్నము సహా ముందుగా భుజిం
చుదానిని యెల్లప్పుడు పొరుగిండ్లలో సంచరించుదానిని యీగుణములుగల
పెండ్లాము పదిమంది బిడ్డలతల్లియయినను దానిని విడువవలయును.

శ్లో॥ వివాదశీలా స్వయమర్థనాశినీ హ్యాక్రోశినీ వా పరగృహవాసినీ వా।
పరానుకూలా బహుపాకభక్షా మాన్యా భార్యా సకలం నాశయంతి॥

టీ॥ జగడమాడునది, యింట్లోనున్న స్వంతసొమ్మును పాడుచేయునది, క్రో
ధముగలది, పరులగృహములకు వెళ్లెడిది, భర్త, యింట్లోవాళ్లు, మాడకుండగా
రహస్యముగా విస్తారభుక్తి తినేది, యీ ఆరుగుణములుగల భార్య తనవంశ
మును నాశనము చేయును.

గీ॥ అనుకూల్యమైనయంగనగలిగిన। సతికి బతికి బరమసౌఖ్యమమరు।
ప్రాతికూల్యమైన బరిహారము సుఖంబు। విశ్వదాభిరామ వినురవేమ॥

టీ॥ అనుకూలదాంపత్యముగల, భార్యాభర్తలకు మిక్కిలి సౌఖ్యము క
లుగును. ప్రతికూలమైనచో నాభార్యను పరిత్యజించడమే సుఖమని తాత్ప
ర్యము.

పరస్త్రీగమనదోషలక్షణము॥

క॥ పాపముల నెలవు పుణ్యాయ। శోపాయము విభవహాని శుచిహాయుష్య।
వ్యాపారవినాశము పర। చాపలతన్ స్త్రీరతంబు జనదెవ్వరికిన్॥

టీ॥ పరస్త్రీగమనమువల్ల పురుషులకు మిక్కిలిపాపము. యశోనాశము,
ఐశ్వర్యనాశము, శుచినాశము, ఆయుర్నాశము, ఉద్యోగనాశము, మొ
దలయినహానులు సంభవించును పరస్త్రీగమనము నిషేధము గనుక వర్జిం
పవలయును॥

భార్యతో సౌఖ్యము లేక యుండి పరస్త్రీలతో ప్రవర్తించుచున్నట్టయితే,
స్త్రీతో తనకు సౌఖ్యము లేకుండినను తనకు కామోద్రేకబాధ యెట్లుండునో య

[illegible]గే తనభార్యకును కామోద్రేక [illegible] యుండిన నను. ఎవడున్నా తనభార్యను వదలిపెట్టి పరస్త్రీ నిచ్చగించకూడదు - జారత్వము చేసినవా స్త్రీలగల పతివ్రతలైన ఆనిభార్యయొక [illegible] చేతను గాని మరియొ [illegible] చేగాని యానపత్యయునసహాయత్వము [illegible] గాని, పరస్త్రీయొ [illegible] వతో కామాతురుడైయుండి - భార్యతో పొందు లేక యుండిపోతి లేక వదలిపెట్టి వ్యాధిగ్రస్తుడుగ నుండినగాని - మూడు హత్యల బాధము చు - స్త్రీహత్య - బ్రూణహత్య - శిశుహత్య - బ్రహ్మహత్య - గోహత్యాది పాతకములను పొందు మహారౌరవ నాటకనరకములయందు బాధలు పొందును [illegible] మేగాక ధననష్టములయు [illegible] సంపత్తులు [illegible]

ఆ॥ ఆలురంభ యైన నతిశోభనయైన [illegible] జారవేశ్యలను జారపురుషు, పా [illegible] దారిగుణకర [illegible] పశ్చిమరాత్రి [illegible] వేమ॥

టీ॥ తనభార్య [illegible] చినసుందరి [illegible] రాలైనను మిక్కిలి [illegible] ముగలది [illegible] నను జారస్త్రీసాంగత్యము వ్యభిచారమునందు లోలుడైయుండును. [illegible] పాలుత్రాగనీక [illegible] పరగడుపున పరుగులెత్తుకొను నాజని తాత్పర్యము.

గీ॥ ఇంటియాలివిడచి యిలజారకాంతల। వెంటదిరుగువాడు వెర్రివాడు। పంటచేను విడచి పరిగయేరిన యట్లు। విశ్వదాభిరామ వినురవేమ॥

టీ॥ భార్యను విడచిపెట్టి జారస్త్రీలతో పొందువాడు వెర్రివాడు, పండు చేను విడచిపెట్టి రాలిపోయిన గింజలు ఏరుకొన్నట్లు [illegible].

క॥ కులకాంతతోడనెప్పుడు। కలహింపకు వట్టితప్పు ఘటియింపకుమీ। కలకంఠ కంటికన్నీ। రొలికిన సిరియింటనుండ నొల్లదుసుమతీ॥

టీ॥ భార్యతో నెప్పుడున్ను కలహపడకూడదు. దోషము లేని దేవట్టి అప [illegible] భార్యమీద నాపాదన చేయగూడదు- అలా చేసినందువల్ల భార్య విచారించి క న్నీరొడిచినందువల్లను, సంపదలుండనేరవు॥

క॥ ఋతుమతియైన పుత్రాగ్రము। పతిగోరిన భార్యయందు బ్రతికూలుండై। ఋతువిఫలత్వము చేసిన। సతనికి మరిబ్రూణహత్యయగు సందుబ్రబుధులు॥

టీక॥ భార్యఋతుస్నానము చేసినదై సంతానము నిమిత్తము కోరికగల దై భర్తను కోరియున్నదానికి ప్రతికూలుడైతనకు నేమియు బాధలుగాని యాటంకములుగాని గ్రామాంతర మందుండుట గాని మొదలుగాగలయా

శంకములు లేకుండాయుండి ఋతుదినములను విఫలముచేసినయెడలనత ను బ్రాహ్మహత్య శిశుహత్యాదిదోషములనుపొంది మహారౌరవాదినరక ములనుపొందును-

పరపురుషగమననిషేధవిషయము-

స్త్రీ యన్యపురుషగమనము చేసేయెడల మహారౌరవాదినరకము లనుపొందడమేకాకుండ యినపగదలుచేదంచబడుచు- నాయుధములచే ఖండింపబడుచు మరగినచమురులో పడద్రోయబడి వేచబడుచు మొదల యినయనేకవాట్లచేయనేకవత్సరములుతజ్జనాది బాధలనుపొందును.

సీ॥ ప్రాణేశుడెరిగినప్రాణంబునకుదెగుదండించునెరిగిన్ధరణివిభు డు। మామయెరింగినమనువెల్లజెడిపోవు దలవరియెరిగినదగువుసేయు। దల్లిదండ్రులెరిగినదలలెత్తలేకుండు రేరాలెరింగిననెత్తిపొడుచు। నాత్మ జులెరిగిన నాదరింపరుజూచి బాంధవులెరిగినబహిష్కరింత్రు। రితరులెరిగికీ ర్తి నెంతయుజాలక్కగా। జారులిందునందుసుఖములేదు। యశములేదుని ర్భయానందమును లేదు। జారుజేరదనదుజారిముఖ్య॥

టీ॥ భర్తయెరిగినప్రాణంబుపోవును-అధికారియెరిగినదండించును- మామయెరిగిన మనువుచెడిపోవును - తలవరియెరిగినదగువుపెట్టును - త ల్లిదండ్రులెరిగినసిగ్గుచేతలలెత్తకుందురు - సవతి- తోటికోడలు - ఆడప డుచు - వీరలెరిగినయెడలనెత్తిపొడుచుదురు - తనపుత్రులు - పుత్రికలు- నెరిగినయెడలనాదరింపరు- బంధువులెరిగినయెడల బహిష్కరింతురు - యితరులెరిగినపతిమునచులక్కగాజూతురు- గనుకతనకాపురమునకు- జా రత్వమునకుగూడసుఖములేదు - యశస్సులేదు- నిర్భరమైనయానందము న్నులేదు-గనుకస్త్రీజారత్వముచేయుటకూడదు-

పతివ్రతావిశేషము-

క॥ నడువడికొరగానన్నను। బడుగైనకురూపియైనపామరుడైనన్। జ డుడైనరోగియైననువిడుచుటమర్యాదగాదువిభునంగనకున్॥

టీ॥ యోగ్యమైన నడవడిలేకున్నను స్థూలవంతుడైనను రూపహీనుడై నను తెలివిహీనుడైనను మందబుద్ధిగలవాడైనను రోగముగలవాడైన

ను భర్తనువిడిచి పెట్టడము స్త్రీకి కూడదు.

శ్లో॥ దరిద్రో వ్యసనీవృద్ధో వ్యాధితో వికలస్తథా। పతితః కృపణో దీనః స్త్రీణాం భర్తా పరాగతిః॥

టీ॥ దరిద్రుడైనను నపుంసకుడైనను- వృద్ధుడైనను, వ్యాధిపీడితుడైనను- వికలమనస్సుకలవాడైనను- జాతిభ్రష్టుడై నీచుడైనను, కృపణవృత్తిగలవాడైనను, దీనుడైనను, స్త్రీకి భర్తయే గతి.

శ్లో॥ నాస్తి భర్తృసమోబంధు ర్నాస్తి భర్తృసమస్సుహృత్। నాస్తి భర్తృసమోనాథో నాస్తి భర్తృసమః ప్రియః॥

టీ॥ భర్తతో సమానమైన బంధువులెవరున్నుకారు, భర్తతో సమానమైన స్నేహితులెవరున్నుకారు, భర్తతో సమానమైననాథులెవరున్నుకారు, భర్తతో సమానమైన ప్రియులెవరున్నుకారు.

శ్లో॥ నాతంత్రీ వాద్యతేవీణా నాచక్రోయాతివైరథః। నాపతిస్సుఖమాప్నోతినారీబంధుశతైరపి॥

టీ॥ తీగెలేనిదే వీణపలుకదు, చక్రములేనిదే రథమునడువదు- స్త్రీకి వందలకొలది బంధువులున్నప్పటికీ భర్తకంటె సుఖము కలుగజేసేవారెవరున్నుకారు.

శ్లో॥ మితందదాతిహి పితామితంభ్రాతామితంసుతం। అమితస్యతుదాతారం భర్తారం కానపూజయేత్॥

టీ॥ తండ్రిఅయినను- తల్లిఅయినను- కుమారుడయినను - ఎంతమందిముఖ్యులయినను - సౌఖ్యమునుయిచ్చేవారుకారు - ముఖ్యముగాభర్తయన్నిసౌఖ్యములనునిచ్చెదువాడుగనుక భర్తనుపూజించడముకంటె స్త్రీకివేరేయితరపూజయేమియూజరూరులేదు.

శ్లో॥ యస్యభార్యాశుచిర్దక్షా భర్తారమనుగామినీ। నిత్యంమధురవక్త్రీచసారమానరమారమా॥

టీ॥ ఎవనిభార్యశుచిగాను- సమర్థురాలుగను - భర్తమాటకుమారాడకుండ సహచర్యానువర్తినిగ నెల్లప్పుడుమధురవాక్కులుగలదిగనుండునో యాస్త్రీమనుష్యమాత్రురాలుగాదు. లక్ష్మితోసమానురాలు-

శ్లో॥ సుతంపతంతంప్రసమీక్ష్యపావకే నబోధయామాసపతింపతివ్ర

శ్లో॥ తథాభవత్ప్రతిభక్తిగౌరవాత్ హుతాశనశ్చందన పంకశీతలః॥

టీ॥ తనకుమారుడగ్నిహోత్రమున బడగా, చూచుచున్న సీతకు
నీ తనతోడయెందు పరుండి నిద్రిస్తూవున్న భర్తకు నిద్రాభంగము లేకుండా
యుండుటకు పతివ్రతకదలకుండయూరకున్నందున పతివ్రతయొక్క పతి
భక్తిగౌరవమువల్లనుండి యగ్నిహోత్రుడేమియు చేయలేక మంచిగంధ
మువలెనే చల్లనైనాడు, గనుక పతివ్రతాధర్మమువల్ల అంతమహిమలు కల
వు. యిందుకు వశిష్ఠ, సుమతి, అనసూయ- సుకంధని - ధర్మాంగ
ముని కుమారిసర్వమైన వారి భార్యలు - చంద్రమతీదేవి - దమయంతీ,
మొదలుగాగలవారలచరిత్రలే వాసనకునిదర్శనములు-

(స్త్రీకి పతివ్రతాధర్మమే ముఖ్యము, నగరియొక్క పేటియు లేదు, భర్తనే సత్తె
వముగా మొగుచుకొని భర్తయందే ధ్యానము చేయవలెను. కృష్ణా, రామా
యనుకొనుచు భగవద్ధ్యానము చేయుచు భర్తయందు లేక పతివ్రత
ముగా నుండకున్నచో మోక్షమార్గమునకంతకంటే వేరేసులభమార్గ
ము లేదు - పతివ్రతముగా వుండేవాడలతనకున్న వంశమున్నూ - తన
భర్తయొక్క వంశమున్నూ పావనము చేసినదై తాను మోక్షమును పొంద
డమేకాకుండ భర్తకున్నూడ మోక్షమార్గమునకు జేసి మోక్షమును కలుగ
జేసినదియగును. ఇతరములైన వ్రతములు మొదలయినవి చేసినయెడల ముక్తి
వచ్చునని భ్రాంతిచే వ్రతములయందే దృష్టికలదై భర్తయెడలనశ్రద్ధక
లదైయున్న పక్షమున పతివ్రతాధర్మముచెడి భర్తయందశ్రద్ధవచ్చి, దోషము
ను పొందును- బౌద్ధమార్గస్త్రీలు రాసురలభార్యలయొక్క పతివ్రతాధర్మ
ము చెడగొట్టుటకొరకే వ్రతములు కల్పించి చేయించుటకు కారణముగా నిద
ర్శనము య్యేయున్నది.

పతివ్రతాలక్షణము॥

క॥ పతి ఈశ్వరుని ప్రాణవల్లభు। హరిభావముగా భజించి యతనితోడు దాను।
స్థిరమై పతివర్తించును। హరిలోకమునందు నంతతానందమునకా॥

టీ॥ స్త్రీ భర్తను భగవంతునిగా భావించి భర్తయున్నూ - దానున్నూ హ
రిదగ్గిరలక్ష్మీవలెనే ప్రవర్తించుచు వైకుంఠమునందెల్లప్పుడానందముతో
నుండవలయును!-

క॥ ఉపవాసంబులు వ్రతములు, దపములు వెయ్యేల భర్తసేవతమ

నిస్కపటతఁగొల్చినసాధ్వికి। సృపవతము ల్లభము లేదు నిఖిలజగములన్॥

టీ॥ ఉపవాసములు - వ్రతములు - తపములు - వెయ్యిచేసిననులాభము లేదు- భర్తనే దైవమని నిష్కాపట్యముతోఁ గొల్చినయెడలనట్టివంటి పతివ్రతకన్నిప్రపంచములయందేవియుదుర్లభము లేదు.

సీ॥ వనరుహాననమనోవాక్కాయకర్మలధవునిదైవముగాఁగఁదలపవలయు । ప్రత్యుత్తరంబీక పనియేమి జెప్పినచెవిజేర్చి వేగంబ జేయవలయు । సత్త్రాములచోటనాప్తభృత్యులయెడమాయాప్రచారంబుమానవలయు। ప్రతివాసరంబుఁ గోధనసిద్ధికైనిలయంబుశుభ్రముగ జేయంగవలయు । యెపుడుతనుజూచునోఁ విభుడింటవచ్చి । యనుచునిర్మలమయిన దేహంబుదనర। పెనిమిటికిష్టమైనభోజనపదార్థ । చయముకడుభక్తితోఁ దాను సలుపవలయు॥

టీక॥ పతివ్రతయయినస్త్రీ త్రికరణశుద్ధిగ భర్తను దేవునిగఁదలచుటయు- భర్తయేపనిచెప్పినను మారాడకుండవిన్నదైయాపనిశీఘ్రముగఁజేయుటయు- సత్త్రాములు- ఇష్టులయిపనిచేసేదాసీలు మొదలయిన ఆప్తభృత్యులువీరలయందుకపటము లేకుండయుండుటయు-ప్రతిదినమూమంగళప్రదముగొంతకిల్లలికముగ్గుంపించుట కడిగించుట తుడిపించుటవగైరాలచే శుభ్రపరచుటయు - భర్తవచ్చితనవెప్పుడుచూచునోయని పరిశుద్ధమైనదేహముతోనలరుచుండుటయు - భర్తకిష్టమైనభోజనపదార్థములను జాగ్రతపెట్టుచుండుటయు - కలదియైయుండవలెను।

సీ॥ నిలయమువాటించినిర్మలదేహమైశృంగారమేప్రొద్దుజేయువలయు। సత్యప్రియాలాపచతురయైప్రాణేశు చిత్తంబుప్రేమరంజింపవలయు । దాక్షిణ్యసంతోషధర్మమేధాదుల దైవతమనిప్రియుదలపవలయు । సాధుదేపద్ధతినడుచునాపద్ధతినడిచిసద్బంధులనడుపవలయు । పూర్వమున బతికిమజ్జనభోజన।శయనపానరతులజరుపవలయు। విభుడుపతితుడైనవెలది పాతివ్రత్య । మహిమబుణ్యజేసిమనుపవలయు॥

టీ॥ ఇల్లుశుభ్రపరిచి, స్నానముచేసి, శుభ్రమయినటువంటిశరీరముగలదియై భర్తయెడలశృంగారములచేప్రతిరోజునప్రొద్దుపుచ్చవలెను- సత్యముగాను, ప్రియముగాను,మాటలలోఁచతురతతోటిభర్తయొక్కమనస్సు సంతోషపెట్టుచుండవలెను। భర్తయేపద్ధతిగానడుచునో తానునాపద్ధతి

ననకయున పానరతులను జరిగించుచుండవలెను-భర్తాపాపాత్ముడైనను స్త్రీ పాతివ్రత్యమహిమవల్ల పుణ్యునిగా జేసి మోక్షము వచ్చేటట్లు చేయవలెను.

సీ॥ విభుడు వచ్చిన రాక విని వేగ యెదురుగా నింటి వాకిటికి రానేగవలయు| పతి దెచ్చినట్టి వేపాటిసంగ్రహమైన సదిలోనికి నిగొంచు నరుగవలయు | కాంతుని చరణముల్ కడిగి పీఠము వెట్టి యనుమతి గృహకృత్యమరయవలయు । నతిరహస్యములైన నాదాయవ్రయములు దెలియంగ పతికి బోధింప వలయు । పురుషుననుమతి లేకను బుట్టినింటి । కొకప్పుడైన బోవుటయును దానుడుగవలయు| వ్రతములను దానములను దేవతలపూజ |లధిపు నానతి లేక చేయంగవలదు॥

టీ॥ పెనిమిటి రాక విని తాను వెళ్లవలసినతలవాకిటి కెదురుగా పోవుటయు- పెనిమిటి తెచ్చినట్టి యేమాత్రపదార్థములనందుకొని లోపల దీసుకొని పోవుటయు - పెనిమిటి కాళ్లు కడిగి కూచుండుటకు పీట మొదలైనవి వేయుటయు- పెనిమిటి సమ్మతినింటి పనులు చూచుటయు- పెనిమిటికి రహస్యములయిన ఆదాయవ్రయములు తెలియునటులింటి గృహకృత్యనడవడికలు తెలియచేయుటయు- పెనిమిటియుత్తరువు లేకుండగా పుట్టినింటికి యొంటరిగా పోవకుండుటయు- పెనిమిటియాజ్ఞ లేకుండ వ్రతములు- దానములు - దేవతాపూజలు- మొదలైనవి చేయకుండుటయు- మొదలైన సద్గుణములు కలిగి ప్రవర్తించవలెను॥

సీ॥ పెనిమిటి పెక్కండ్ర వనితలగైకొన్న సహమయిన వర్తనసలుపవలయు| రమణుడేగతిన పరాధంబు జేసిన యెగ్గొసర్పక క్షమియింపవలయు| వ్రకాంతమున ప్రియుడిచ్చగించిన తనసురతపై పుణ్యంబు జూపవలయు | సఖునితో నానగూడి సవతిగోచరమైన కోపంబు మానిగైకొనగవలయు| నెట్లు పతికిని పైనిందబుట్టనేని | నోర్చి పలుమారు దడవకనుండవలయు | వనవిహారంబులను మనోవాంఛితార్థ । దాయకములనిత్యము ప్రియ దనుపవలయు॥

టీ॥ పెనిమిటియనేక స్త్రీలతో సాంగత్యము చేసినను సహించుటయు- పెనిమిటియేమియపరాధము చేసినను తప్పులెంచక సోఖ్యకలిగియుండుటయు- పెనిమి[illegible]హస్యకయ్యకోరినప్పుడు తనసరతియొక్క నేర్పును జూపి సౌఖ్యమును కలుగచేయుటయు- పెనిమిటి సాంగత్యము చేసిన సవతినిజూచి కోపము చేయక గ్రహించుటయు- యెట్లుగా తనమీద నిందకలిగిన నోర్చియూ

నింటనున్నవాటిమాటికి తానెంచక యుండుటయు - తనవిహారములయందు తనకోరినవాటినియిచ్చుటయు మొదలయినవాటిచేత పెనిమిటిని నిత్యము సంతోషపెట్టుటయు మొదలయిన సద్గుణములచేత ప్రవర్తించవలెను॥

సీ॥ పరిజనవాహనపశుపిక శారికాసార సంరక్షణ సలుపవలయు । గురుజనంబులయెడ పరమభక్తి వహించి చెప్పినయుడిగంబు చేయవలయు । సవతిపట్టున మహాసౌజన్యమై కూర్మి సోదరిమారుగా జూడవలయు । సవతిబిడ్డలగాంచి సంతసిల్లుచు మది తనదు బిడ్డలవలె దలపవలయు । మగడు పరదేశమరిగిన మంగళంబు । సూత్రమేగాని శృంగారశుభగము డిగి । యుత్తమాములచేరువనలరి పాన్పు । నందు శయనించవలయు కులాంగనకును॥

టీ॥ భృత్యులు - గుర్రములు - పశువులు - చిలుకలు - గోరువంకలు - మొదలయినతమయొక్క ప్రాణిగణములయొక్క సంరక్షణయు - నత్తమామలయందు మిక్కిలి తల్లిదండ్రులయెడవలె భక్తితో వారుచెప్పిన శుశ్రూష చేయుటయు - సవతియెడలనతిస్నేహమునుంచి తోడబుట్టినదానివలె నేచూచుటయు - సవతిబిడ్డలను తనబిడ్డలవలెనే తలంచి సంతోషించుటయు - భర్త యూరికి వెళ్లినచో మంగళసూత్రము - పత్తుగంటు - మట్టెలు - గాజులు - కాటుక - పసపు - కుంకుమ - మొదలయినవి ఎప్పుడూ విధిగానుండవలసి నితప్ప మిగిలినయితరమైనయలంకారములనలంకరించుకోక తీసివేసి - యు
మలు పరుండే స్థలముకు సమీపస్థలమున పరుండుటయు - మొదలయి
గులుకలిగి ప్రవర్తించవలెను॥

దేశమునకు నాథుం । డరిగినతత్క్షేమవార్తలరయుచు నత్యు । త్సరవున వ్రతములు దైవత । పరిచర్యల జేయవలయు పతిమేల్ కొరకున్॥

టీ॥ పెనిమిటి, యితరదేశమునకు బోయినప్పుడు భర్తయొక్క క్షేమవార్తను దెలుసుకొనుచు - భర్తమేలుకొరకు వ్రతములు మొదలయిన దేవతాపరిచర్యలు జేయుచు - ప్రవర్తించవలెను॥

గీ॥ పుట్టినింటనున్న ప్రొద్దుల ప్రియుడు రాక । వినినయప్పుడు తొంటి వేషము డిగి । సఖులు దాను నెదురు చనుదెంచి నీరాజ । నంబు జేయనుత్సవంబు తనరు॥

టీ॥ పతివ్రత పుట్టినింటనున్న సమయమునందు పెనిమిటియొక్క రాకవినియలంకరించుకొని - చెలికత్తెలు - తాను - పెనిమిటికెదురుగ వెళ్లి మంగళహారతినియ్యవలెను॥

గీ॥ భర్తచేత నియోగింపబడక సతియు । నెద్దియైనఁ జేయఁగాదగదెట్టులైన
ను। భర్తచేత నియోగింపబడినదాని। జేయకునికి దోషంబని చెప్పె మనువు॥

టీ॥ భర్తవల్లను నియోగింపబడకుండ నే పనియున్ను చేయకూడదు - భ
ర్త వల్లను నియోగింపబడినదానిని జేయకుండయుండకూడదు, యిట్లుల చే
యనియెడల దోషము సంభవించునని మనువు చెప్పెను.

క॥ ఆయంబుకొలది దెలియక । సేయంగాతగదు వ్రయము సేయం దోసికే
చేయంగవలయు నేనియు। నాయర్థమునందు పాదమైనను నొవ్వున్॥

టీ॥ పతివ్రతయైన స్త్రీ భర్తయొక్క యాదాయమును తెలుసుకొనకుం
డ వ్రయము చేయకూడదు - చేయవలసియున్న యాదాయములో నాలుగవ
వంతుభాగము ఖర్చు పెట్టవచ్చును॥

మ॥ కసువున్ కట్టెలు నూక యున్న ముకయంగారంబును భస్మము । న్వస
లంబాయకఁ జేర్చి దాసులకు రక్షవ్యాప్తి బాలించి దు । ర్వ్యసనంబుల్ జనఁ జేసి
భర్త విడువన్ వస్త్రాదిసంరక్షతైఁ । బిసబాహాయము మిన్ననర్దనువు సద్వ్ర
త్యావళిఁ శుద్ధమై॥

టీ॥ కసువు- కట్టెలు- ఊక- నిప్పు- బూడిదె- యివి పారవేయక దాచు
టయు - అనగా యెంత స్వల్పవస్తువునయినను వృథాగాపారవేయక జాగ్ర
త పెట్టవలెనన్న భావము భృత్యులకు పనిపాటలు చెప్పతగినట్లు పరిపాలనము
చేయుటయు - దుర్వ్యసనంబులు త్రోసివేసి భర్త కట్టివిడచిన బట్టలను సంర
క్షించుటయు - మొదలయిన సద్గుణములు కలిగి ప్రవర్తించవలెను॥

శా॥ పూదోటల వృక్షవాటికలలో ఫలశాకభాండావళుల్ । గా
వింపన్వలయున్ విదూషకనటక్రాంతాంగనాభిక్షుకిన్ । దైవజ్ఞ వ్యభిచా
రిణీ వివిధమంత్రప్రక్రియాయోగినీ । భావస్త్రీ సహభావణంబులు
న సద్భావంబు సత్కార్యముల్॥

టీ॥ పతివ్రతయైన స్త్రీ పువ్వుల తోటలయందుండే పువ్వులు మొద
లైనవియు - వృక్షవాటికలయందున్న ఫలములు మొదలైనవియు సంగ్ర
హించి- పెనిమిటికినిచ్చుచుండవలెను- విటనటవిదూషకుల సహవాసము
గల స్త్రీలు- భిక్షుకి- సోదెవగైరాలుగురిచెప్పె స్త్రీ - వ్యభిచారిణి- మంత్ర
తంత్రాద్భుతములుగల స్త్రీ- యోగిని - మొదలైన స్త్రీలయొక్క సహవా
సము లేకుండా యుండి ప్రవర్తించవలెను॥

సత్యాద్రౌపదీసంభాషణము.

సీ॥ నీప్రియభర్తలనిర్మలవృత్తుల బ్రకటతేజులలోకపాలనిభుల। భార్గవి
సోకభంగినివదలక చెలువమొప్పంగిభజింతుదగిలి। యొకరొకరొకఁ
గనువిడనీకెప్పుడనురక్తులగుట యత్యద్భుతంబు। నగుమొగంబులకా
నిసారిసీదెస నెప్పుడుతులకు గినుకయొప్పాట లేమ॥

టీ॥ నీయొక్క ప్రియభర్తలు నిర్మలవృత్తిగలవారు - ప్రకాశమాన
మైనకాంతిగలవారు - భూమిపాలకులు - భర్తలు - నిన్నువొక్కమోస్తరు
నవదలకుండా చిన్నదానా యెక్కువగా నిన్నుకోరి భజింతురు - వొకొక్కనికం
టెను చిన్నదానా నీయెడల యెప్పుడూ ప్రేమగలవారైయుండుట యాశ్చర్యము -
నగుమొగము లేకాని చిన్నదానా నీయందు యెప్పుడూ భర్తలకు కోపము
యెంతమాత్రమున్నూ లేదు॥

గీ॥ వ్రతము పెంపా మంత్రౌషధవైభవంబొ। సరసనైపథ్యకర్మకౌశ
లమొ చతుర। విభ్రమోల్లాసరేఖయో వెలదినీవి। శేషసౌభాగ్యహేతు
వు చెప్పుమనాకు॥

టీ॥ వ్రతములయొక్క విశేషమో - మంత్రౌషధముల వైభవమో - సర
సనైపథ్యకర్మకౌశలమో - ఐశ్వర్యసంతోషరేఖయో - చిన్నదానా - నీ
యొక్క విశేషసౌభాగ్యహేతువు చెప్పుము నాకు॥

క॥ ఏనును నీవలననిజము। గానిది యంతయును నెరిగి కమలదళాక్షుం।
బూని వశగతుని జేసియు। నూనస్నేహానుభోగయుక్తి దలిర్తుం॥

టీ॥ నేనున్నూ నీవలన నిజముగా యీయంతయున్ను యెరిగి కృష్ణమూర్తి
ని బూని వశమును జేసుకుని యెల్లప్పుడూ స్నేహానుభోగయుక్తి పొందుదును॥

క॥ అనియడిగినమదినించుక। గినుకవొడమ నక్షణంబు కొంచుచు గృష్ణప్రియు
లకా। సినియగుచు సత్యభామం। గనుగొని యిట్లనియె నిర్వికారాకృతియై॥

టీ॥ అనియడిగినమనస్సునందు కొంచము కోపము వచ్చేసరికి అప్పుడు కొం
చెము కృష్ణప్రియులకా సినియగుచు సత్యభామను చూచి యిట్లాగు నన్ను నెనసి శ్చే
ష్టతను పొందినదై యంటూ॥

క॥ నను నిట్లు దుష్టవనితా। జనముసటులుగాదలంపజను నేసీదుం। మ
సొప్పదు పురుషోత్తము। వనితవుగాదగవు నీవు వనరుహనయనా॥

టీ॥ నన్ను యిట్లు దుష్టస్త్రీలవలె నేతలచడం నీకు తగునా మనసొప్ప
దు కృష్ణమూర్తికి భార్యగాతగవు నీవు పద్మనేత్రి॥

వ॥ అని మేలంపుచందంబుగా వివేకహీనతయొరుక పద్మనాభి పాంచా
లి మరియునిట్లనియెను॥

గీ ॥ ఇట్టివర్తనముల నెపుడు పాండవులకు। దగిలి ప్రియము సేయుదగి
తిగాని। మగువ నీవు చెప్పు మందులు మాకులు । నింద్రజాలములును నేనె
రుంగ॥

టీ ॥ యిటువంటినడువడికెలు వలన నెల్లప్పుడు పాండవులకు తగిలి చే
యుచగితినిగాని - చిన్నదానా నీవు చెప్పే మందులు మాకులు - ఇంద్రజాల
ములును - నేనెరుగను॥

వ॥ అనిన విని లజ్జాకలితచిత్తయగు సత్యభామ పాంచాలి కిట్లనియెను॥

క॥ ఏనెరుగమి నిట్లడిగితి। నా నేరమి సైపవలయు నగవుగ గొనుమీ। మూ
నిని నా పలుకులు స। న్మానితము భవచ్చరిత్ర మహిమ ధరిత్రిన్॥

టీ ॥ నేనెరుగక ఇట్లా అడిగితిని నా నేరము క్షమియించినగు బాటుగా
ఆలోచించుము - చిన్నదానా నా మాటలు సన్మానితము భూమియందు నీ యొ
క్క - చరిత్రమహిమ॥

అనినం బాంచాలి మందస్మితాననయగుచు నది యట్లగాక యని పలికి మ
రియు నిట్లనియె॥

క॥ పతిమనసు నాచికొనియెడు । చతురోపాయంబు నీకు జలజాక్షి సువి।
ఖ్యాతమతి జెప్పెద వినుము । ఖ్యాతము సుధర్మాన్వితమును శీలంబునుగాన్॥

టీ ॥ పతియొక్క మనస్సు నాచికొనియెడు చపలనేత్రి నీకు యోగ్యమై
నిశ్చయమతిని జెప్పెద వినుము - ఖ్యాతమును - ధర్మాన్వితమును - శీలత్వ
ముగాను -

చ ॥ అలయక మంత్రతంత్రవివిధౌషధభంగుల జేసి యొంతయున్ । వ
లతురు నాథులంట మగువారలు వేలతనంబు దానమున్ । కలిగిన ప్రేమ
యున్ బోలియు గానియొకంటను సిద్ధి బొందద। ప్పాలతులతో డియుక్కియ
హి పొత్తుగ జూచు విభుం డెరింగినన్॥

టీ ॥ ఒప్పుటట్టుగా మంత్రతంత్రవివిధౌషధములచే తనను భర్తలు
స్త్రీలని విస్తారం బేలతనము చేసినట్టయి తేనది సిద్ధి పొందదు గదా - భర్త కు తె
లిసినట్టయి తే మనసు వుండే ప్రేమ కూడా పోయి - ఆ స్త్రీలతో కూడి వుండుట
కు పాముతో పొత్తువలె నే భర్త తనను చూచును॥

చ ॥ మగువ యొనర్పు వశ్యవిధి మందులు మాయలు నొందు చంతనై।

మగనికి దెచ్చురోగములు మూనక మూకజడాదిభావముల్ । మొగినొనరిం
చునస్థిరితమల్లన చేసిన చేత తైతుదిగా । జగమున నెక్కునిందయును సద్గతి
నియమవచ్చునింతికిన్॥

టీ॥ ఆ పెట్టినమందుల మూలములవల్ల బాధించి భర్తకు రోగములు పుట్టిం
చి మూగతనము కలగజేయును - మతిలేకుండా చేయజేయున్ను తాను చే
సినపనులవల్లను బాధించి అధరుడు జగత్తుకు అంతకూ తెలిసిననిందకలుగజేయు
న్ను - సద్గతికి హానియున్ను వచ్చును॥ అట్టి మంత్రతంత్రవిధములవల్లను భ
ర్తకు మరణమున్ను కలుగును॥

క॥ కావున సతులకు నెప్పుడు । గావింపగదగదు కపటకర్మంబులతో ।
భావమెరిగి వశవర్తిని । యై చనితచరింపవలె యుగము నెల్లవియున్॥

టీ॥ కనుక భర్తలకు నెప్పుడున్ను కపటకర్మంబులయిన మంత్రతంత్ర
మందులు చేయకూడదు. భర్తయొక్క భావమెరిగి వశవర్తినియై సంచ
రించినట్లయితే అన్నిప్రియములున్ను కలుగును॥

వ॥ పాండవులయెడ నేనేవర్తించి యిట్టిసౌభాగ్యంబునందితి నదినీకు వె
లుంగించెద నేర్పడ వినుము॥

సీ॥ పతులాత్మ నొండొక పడతుల గలసిన నలుగనయేర్పడ నలవాంకరింప
కుండ దపరిమాదంబుమాని వారికి చిత్తమేకముఖంబుగ నెల్లప్రొద్దు । భక్తి
చేయుదు చూపు పలుకులు గోరికయు చేష్టలు వింతగా జేయనెపుడు। నమర
గంధర్వయక్షాదులందైనను బురుషునన్యుని తృణంబుగ దలంతు । స్నానభో
జనశయనాదిసంప్రయోగ। మర్థిబతులకు మున్నెందునాచరింప। బతులు వ
చ్చిననాసనపాద్యవిధుల। భక్తితో నేనకావింతు బనుపనోరుల॥

టీ॥ భర్తలు మరియొక స్త్రీలతో ప్రవర్తించినట్లయితే-అలుగను -కో
పించను - మదము - గర్వమున్ను మాని వారికి మనస్సు ఏకముఖంగా యె
ల్లప్రొద్దుల భక్తిని సేయుదును- చూపు- పలుకులు- కోరికయు- చేష్టలు
వీటియందు వ్యతిరేకభావముగా నెప్పుడున్ను చేయను. అమరగంధర్వయ
క్షాదులయినను అన్యపురుషుని తృణంబుగదలతు. స్నానభోజనశయనాది
పనులు భర్తలకుముందర జరపకుండా నేను ముందుగా చెయ్యను. భర్తలు
వచ్చిన అసనపాద్యవిధులు భక్తితో నేనే చేస్తానుగాని మరియొకరిని పంపను॥

చ॥ తగియొకవేళయందు నియతంబుగ మజ్జనభోజనక్రియల్ । దగవా
దగు భర్తలకు ధాన్యధనంబులు రిత్తచేయవ్రయిం। బగుటకు సోర్వ నెప్పు

టంగృహస్థలభాండవిశోధనంబులి। మ్మగనాకనాడు నేమరబ్రోవకము స
ల్బుదుబంధుకోటకి॥

టీ॥ తగినవేళలయందు నియమముగా స్నానభోజనక్రియలు భర్తలకు జాగ్రత పరిచి వుంచుతాను. భర్తలకు ధాన్యధనంబులు వృధాగా అధికముగా ఖర్చుపెట్టుటకు యెప్పుడు నోర్వను - గృహములు - స్థలములు - భాండములు శోధించటమున్ను ఇమ్ముగా ఆమోదముతో నొకనాడయినా మరువక బంధువులందరికి జాగ్రత పెడతాను-

క॥ పలుమారుందల వాకిట। మెలగుటయు సతీజనైకమిత్రితకలహం। బులకేగుటయు నగుపలుకుల। వెలుచనగుట నాకుగాని పేరి వినుగువా॥

టీ॥ పలుమారున్ను తలవాకిట మెలగుటయు- యోగ్యము లేని స్త్రీలతో స్నేహము చేయుటయు- కలహములకు వెళ్లుటయు-నవ్వుతూ పలుకుటయు- విస్తారముగా నవ్వుటయు ఇవి నేను జరిగించేదానను కాను-

క॥ పతులిచ్చ మెయి ప్రవాస। స్థితులైనం బుష్పగంధదీప్తాభరణ। ప్ర తతిధరియింప తద్గత। మతినగుచు తదాగమంబు మదిగాంక్షింతున్॥

టీ॥ భర్తలు ఇచ్ఛగా పరవాసస్థులైయుండినప్పుడు పుష్పములు- గంధములు - దీప్తి కలిగిన ఆభరణములు మొదలయినవి ధరింపను, ఆ భర్తల యొడ మనస్సుగలదాన్నై వారిరాక నిమిత్తము మనస్సునందు కోరుతూ వుంటాను॥

ఉ॥ అత్తకు భక్తి గల్గి మది సాయము చెప్పినమాటకెంతయున్ । వృత్తములావహింతు గురువిప్రసురాతిథిపూజనంబుల। త్యుత్తమభక్తి నేనతగ సొంపి తొనర్తు ప్రియంబు దాల్మియుం। మెత్తదనంబు సంతతము మేలుగ నాత్మ సమస్థ భంగులం॥

టీ॥ అత్తగారియందు భక్తి గలిగి అవిడ చెప్పిన ప్రకారము వహించి అం
తయు లుతొ। ఖర్చు పెడుతూ ఆవిడ చెప్పిన పనులు చేస్తూ - గురువులు- బ్రాహ్మణు
యముతొ - అతిథిపూజలు ఉత్తమభక్తితో తగినవోపికతోను చేస్తాను - ప్రి
మస్తమయ్యు - ఓర్పుతోను - విధేయతతోను- ఎల్లప్పుడు మేలుగదాల్తుసుస
క ॥ కడుస్నేహపూర్వకంగాను చేస్తాను॥

కోపం। ...మ్మగలను మ నీశ వ। చెడిమొత్తదు జగింపభంతపింహలు
...నగాశిపి పకులు। వను పుసలా, గాలని వెరప్ప, వదలక గాలు

తున్॥

టీ॥ విస్తారము మ్మృమపులనుచు దేవక చెసి హెచ్చుదున్ను చరింపను, భ
ర్తలు కోపపడినవారు విమ సర్పములవలెకూ్రులనుకోక ప్రియవదలకుం
డ కొలిచెదను

సీ॥ మా యత్త పృథ్వీసమానప్రభావ కుంతిభోజాత్మజ కోమలాంగి।
సతతంబు భోజనస్నానాదికములయందిమ్ముగ బరిచర్య యొనజేసి। సంప్రీతి
జేయుము జనవంద్యశుద్ధ చరిత సయిం బంతి నిత్యంబు పసిడి। పళ్లెరంబుల గు
డ్చుబ్రాహ్మణులతిపుణ్యులెనిమిది వేలు సమిద్ధమతులు। యతులు పది వేలు హా
రలకినుదినంబు। నన్నపానంబుల మసహాయ నగుదు। నొడికముగ నేన కా
వింతు సితవస్త్ర। భూషణాములబరితోషముగసొనర్తు॥

టీ॥ నా యత్తగారైన కుంతీదేవికి యెల్లప్పుడును భోజన స్నానాదికము
లావిశ్వకిష్టము వచ్చి ప్రీతిగా నుండేట్టు లిమ్ముగాను పరిచర్య నే సే పయ
చుంచును - ధర్మరాజుయొక్క పత్నిని నిత్యమూబంగారుపళ్లెరముల
లో భోజనముచేసే యతిపుణ్యవంతులయిన బ్రాహ్మణులెనిమిది వేలు యతు
లుపది వేలమంచున్ ప్రతిదినము వారికిసన్నపానాదులయందు సహాయు
నగుదును - ఉచితవస్త్రభూషణాది పరితోషణములు నేనే చేయుచుండుదును॥

వ॥ మరియు ధర్మరాజునగరియందుగనక భూషణాలంకృతులయి పరి
చారికలు నూరువేలు కేయూరబగలును బాత్రహస్తలై యభ్యాగతజనం
బు ప్రొద్దుపొడుపు వెండిబుకలకు విగెల్లనిట్టిట్టిమెలకువతో మెలంగుదురని తి
త్యాకృతంబులు నేనయెరుంగుదు నిరంతరమద ధారాతరంగితకపోలం
బులైన భద్రగజశత సహస్రంబులు ప్రభూతజవ సత్వ సమున్నతంబులైన
యుత్తమాశ్వశత సహస్రంబులుగలవు - వానికినన్నిటికిని తోచితఖాద్యం
బులొనరింపనువగవారి నేనసియమింతు సఖండభాండాగారపూరితంబు
లైన యగణ్యమణికనకాదిసమస్తవస్తువులును ప్రతిదినవిహితంబులైన యా
యవ్యయంబులు నాయెరుంగనియవి లేవు - గోపాలజనంబులు మొదలుగాగల
సకల భృత్యజనంబుల జీవితంబులనరసి మేననడపుదును బరమయోధను
లగు పాండునందనులు కుటుంబభారంబు సర్వంబును నాయందసమర్పిం
చి వారు నిర్భరులై యిష్టవిహారంబులసలుపుదురే నెల్లవెంటనప్రమత్తనై వ
ర్తింతును॥

ఆ॥వె॥ దేని జామునగలుగ వెడసిత ప్రబోంచుదు। గానిరాజ్యభోగ్యకార్య

నము క్తినట్టినయనసాకు నాహారనిద్రల కడము లేకుప వ్వోయెల్లపోయెద్దు॥

టీ॥ నాకు రాత్రియుండగానిద్రనుపొందుదునుగాని - రాజ్యభారకార్యముల వల్లనాకుభోజనముకు - నిద్రయు నెల్లపోయినది తెరపి లేదు॥

చ॥ పతిగడకంగదైవతముభామల కెందును లేదుప్రీతు స్త్రీ। పతికరుణించెనేనికలభూషణభాసురభూషణాంబరా। స్వతధనధాన్యగౌరవముపత్రిత సంతతియుఁ యశంబుసద్గతియునుగల్గునొంతు మెయిగల్గునెయున్న తెరంగులారయఁ॥

టీ॥ భర్తకంటె దయివము స్త్రీలకెందునూ లేదు. ప్రీతిగలవాస్త భర్తకరుణించినట్టయిన భార్యపరికాశించుచున్న - భూషణ వస్త్ర - ధన ధాన్యములు - గౌరవము - ప్రఖ్యాతమయినసంతతి - యశంబు - సద్గతి యున్న - యువియన్నియునుగలిగియుండును॥

గీ॥ కరముదుఃఖపడినగానిమొక్కింతసౌ। ఖ్యంబుధర్మగతియుగలుగ దెందు। జూడనాభర్తృశుశ్రూషఫలమునం। తతసుఖంబుగలదుధర్మ వాదవు॥

టీ॥ చెయ్యికష్టపడినంగానికొంచమయిననెందులోను సౌఖ్యము - ధర్మగతియుగలుగదు. చూడభర్తయొక్క శుశ్రూషఫల మెల్లప్పుడూ సుఖము కలదు. ధర్మమునుపొందును.

క॥ కావునసిత్యముసమ్యగ్భావము ప్రేమంబు వెరవుభక్తియుబ్రియముం గావింపుముప్రియు నెడనీభావ మెరిగియతడుదాసపైబడి మరుగుఁ॥

టీ॥ గనుకనిత్యముతప్పనిభావమును - ప్రేమయును - భయమును - భక్తియును - ప్రియమును - కలిగిభర్తయెడల నున్నట్టయిన నీభావమెరిగినపైని ప్రేమించును.

మ॥ వనజాక్షుండుగడంగినీదగుగృహద్వారంబు జేరంగవచ్చెనసంగావిని లెమ్ముసంభ్రమముతో జెన్నొందునభ్యంతరం। బునకున్ వచ్చినసంస్నానాదికరణంబుస్థిర్పద తజ్జనం। బునియోగించితినంచునుండక ప్రియంబు త్సేయునీవుందగన్॥

టీ॥ నీభర్తనీవుండేయింటిగుమ్మముదగ్గిరకువచ్చినట్టువినగానే లేచి సంతోషముతో స్నానాదికరణంబులుదగ్గిరవున్నవాళ్ళకుపురమాయించినానని యూరకొనియుండక ప్రియముతో నీవే చేయవలెను॥

చ॥ తివిరి మువారిసికుగసి తీర్పగ జెప్పినపలుకు గిలిసన్ [illegible] నేత్రిని

మనసుగూడినవారికి నైనఁ జెప్పఁగా। వలవదు దాన నొండొక నెపంబునఁ జే
తు రెరింగిరేని సవతులు కృష్ణుబుద్ధి విరసంబగు నీదెస తత్ప్రియోక్తి చేఁ గా॥

టీ॥ నీ భర్తయైన కృష్ణమూర్తి నీతో ప్రీతిగా జెప్పిన యే మాటలైనను మరి యే వైనను నీ మనస్సుతో కూడిన వారి కెవరికైనను చెప్పకూడదు- అలా చెప్పినట్టయినను అది యొక నెపంబుగా వారెరిగినట్టయితే ఘటింతురు - నీ సవతులెరిగిరేని కృష్ణుని యొక్క బుద్ధి నీ యెడల విరసము పుట్టేటట్టుగా సమయోచితయుక్తి చేతను చేయుదురు॥

చ॥ పతికిననుంగులైన తగు బంధుల మిత్రుల భోజనాదులన్। తత్కృతము
లనాదరించుచు నకృత్రిమభక్తి విశేష సంతతో। ద్ధితమతి వచరింపు ముత
దీయహితేతరవృత్తులైన వా। రి తివభవత్సుహృజ్జనము లైనను గైకొనకుండుము
మేర్పడన్॥

టీ॥ భర్తకు ముఖ్యులయిన తగు బంధువుల యొక్కయు మిత్రుల యొక్కయు భోజనాదులను జాగ్రత పెట్టుచు నాదరించవలెను. భర్త యెడల కృత్రిమము లేని భక్తితో విశేషముగా నెల్లప్పుడు మంచి మనస్సు గలదానవై సంచరించుచుండవలెను, తదితరమయిన పనులు చేసినవారు నీకు స్నేహితులైనను గైకొనకుండా యుండవలెను॥

క॥ కులపతులు సుసతులును నిర్మలవతులు నయోగ్య మగువలతో
డ। జెలిమి యొనరింపనది దు। శ్శీలసితవసితాఖియు ప్రియుఁ విడుప్రముతరుణీ॥

టీ॥ కులశ్రేష్ఠులయిన భర్తల యొక్క భార్యలైన నిర్మల సతులైనటువంటి స్త్రీలతోను చెలిమి జేయవలెను - దుష్టనడత గల దుర్మార్గ స్త్రీలతో స్నేహము చేయకుండా యుండి దగ్గరకు చేరనియ్యకుండా యుండవలెను॥

క॥ వినుప్రద్యుమ్నాదిభవత్తన। యులతో నైన నేకతంబున నేకా, స
నమున నుండుట దూష్యంబని యెరుగుము సతులచరిత లతిముఖ్యకరముల్॥

టీ॥ వినుప్రద్యుమ్నుడు మొదలుగాగల నీగర్భవాసమున పుట్టినవారితో నైన నేకాసనమున గూర్చుండుట దూష్యమని యెరుగవలయును, అనగా పతివ్రత వయస్సు వచ్చిన తనకొమారునితో నైనను - ఏకముగా నొకయాస్తరణమీద కూచుండుట యును మరియొకరి దృష్టికి కనపడకుండా యుండేటట్టుగా నుండే స్థలమున ప్రయివేటుగా యిద్దరే కూచుండి మాట్లాడుట యును కూడదనుట స్త్రీల యొక్క చరిత్రల ముఖ్యకరములు॥

శ్లో॥ పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే। పుత్రో రక్షతి వార్ధ

నస్త్రీస్వాతంత్ర్యమర్హతి॥

టీ॥ బాల్యదశయందుతల్లిదండ్రులయొక్క సంరక్షణలోను యౌవనదశయందుభర్తయొక్క సంరక్షణలోను వార్థక్యదశయందుపుత్రునియొక్క సంరక్షణలోనుండవలసినదేగాని స్త్రీకియెప్పుడున్ను స్వాతంత్ర్యము లేదు.

శ్లో॥ స్త్రీపుంవచ్ప్రభవతియధాతద్ధిగేహంవినష్టం॥

టీ॥ స్త్రీపురుషునివలెనేయెవతెయైతే పెత్తనము జేయుచుండునో యా గృహము చెడును.

మహాభాగ్యతగానుండే పతివ్రతామహిమావిశేషమునకు-చంద్రమతి ధర్మాంగదునిభార్య - అనసూయ - లోపాముద్ర - అరుంధతి- గాన్ధారి - ద్రౌపది మొదలుగాగల యనేకపతివ్రతాస్త్రీలకథలేమనకు నిదర్శనములు॥

ఇంతేకాకుండా హరిశ్చంద్రుని భార్యచంద్రమతీదేవి తమయొక్క పోయినటువంటి కుమారుని దహనమునకు తీసుకువచ్చినప్పుడు హరిశ్చంద్రుడు చంద్రమతియని నొకరినొకరు గుర్తించినతరువాతను పుత్రశోకమున దుఃఖించుసమయమున పైగా నిరపరాధినిన్నైన తనభార్యను నరకవలసినసమయమున భర్తనరకలేక విచారించుచున్న సంగతిలో భర్తతో నావంటిభార్యలనేకమందిమీకుదొరుకుదురు మీసత్యముమాత్రము తప్పవద్దు తననుతప్పకనరికివేయుమని చంద్రమతిచెప్పెను తనప్రాణముకుసహాయించక భర్తసద్గతిగోరకేయాలోచించిన మహాపతివ్రతాశిరోమణియయియుండెను. ఇంతేకాక సత్యమందు యెంతమహిమయున్నదిన్ని యిందుమూలమున తెలుసుకోవలెను. ఇంతేగాక ధర్మాంగదుడుపాముయజ్ఞ నింప… ముక న్యాయముగా పెళ్ళిచేసినటువంటి పతివ్రతాశిరోమణియైన యమునసభార్యయొక్క పతివ్రతామహిమభాగ్యతచేత నేతన భర్తయయినపాముచేతను తనయావజ్జీవము సౌఖ్యముగతిలేకుండాయున్నటువంటిపాముగానున్న భర్త మనిషియాయెను అభర్తతోటిసౌఖ్యపడెను సావిత్రితనభర్తయైశ్వర్యముపోయినదనియాయువు లేదని తెలిసినప్పటికీ యాయననుతనభర్తగా తనమనస్సునందుతలంచునంతమాత్రముచేతను నారదుడుతల్లితండ్రులకెంతచెప్పినను నాయననే వివాహమయ్యెదనని దృఢనిశ్చయము గలదియై వివాహమాయెను పతివ్రతాశిరోమణిగనుకనే యొకదినుమ్మహాత్మురాలైన నామెభర్తనుతీసుకునివెళ్ళే

యమధర్మరాజున్ను తీసుకు వెళుతూవున్న సూక్ష్మమైనభర్తయును ఆమె దృష్టికి కనపడుటయు భర్తతో కూడా వెళ్లుటకు సత్తాగలదియు అయి తన అత్తగారికి మామగారికిన్ని నేత్రములూ దేశమూ తెచ్చుటయు తనతల్లితండ్రులకు కుమారుళ్ళు కలిగేటట్లుగా చేశి వంశము నిలబెట్టుటయు తనభర్త సంజీవింపచేసుకొనుటయుగల మహిమకలిగినది అయెను గనుక పురుషునకు సత్యపౌరుషనీతివిశ్వాసములతో అలంకారధనరూపసంపన్నతలు సమానములు కానేరవు స్త్రీకి పతివ్రతాధర్మసత్యములతో రూపఅలంకారసంపత్తులు సమానములు కానేరవు॥

శ్లో॥ హీనజాతిస్త్రియం మోహాదుద్వహంతో ద్విజాతయః । కులాన్యేవ నయంత్యాశు ససంతానాని శూద్రతాం॥

టీ॥ ద్విజాతులనగా బ్రాహ్మణులు - క్షత్రియులు - వైశ్యులు వీరు హీనజాతిస్త్రీని మోహమువలన బరిగ్రహించి వివాహమాడితే నివారికిం గలిగిన సంతానములతో కూడా వారికులములు శూద్రత్వమును పొందును॥

బ్రాహ్మణుడు బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రస్త్రీలను - క్షత్రియుడు క్షత్రియ వైశ్యశూద్రస్త్రీలను - వైశ్యుడు వైశ్యశూద్రస్త్రీలను - క్రమంబుగా వివాహము కావచ్చునని చెప్పబడియున్నది గాని హీనజాతిని తక్కువ జాతిస్త్రీలను వివాహమగుటయు గాని, జారత్వము చేత పొందుటయుగాని కూడదు అలా సంభోగించితే తనయొక్క బీజము యోగ్యతగల స్వకులభార్యాక్షేత్రమందు పడితే ఆబీజముకు యోగ్యమయిన జన్మము వచ్చును. తక్కువ క్షేత్రమందు పడితే నీచపుజన్మము వచ్చును. అలా తనబీజముకు నీచపుజన్మము వచ్చినందువల్లను ఆబీజము నీచపుక్షేత్రమందు పడవేసినందువల్ల పుట్టి నీచపుజన్మ తనకు వచ్చినది గదా యని ఆబీజము దుఃఖించి శపించును. అందువలన తనకు నాశనము వచ్చును, యింతే గాక స్వకులస్త్రీని వివాహమయిన భార్యయందు పుట్టిన ఆత్మా వై పుత్రనామాసి అనే వాక్యమును బట్టి తనయొక్క బీజము తనయొక్క తేజస్సే అయివుండి వున్నది. గనుక తనబీజమువల్ల పుట్టి జన్మించినవాడు తానే తనస్వకులభార్య గర్భమందున తాను తిరిగి జన్మించినట్లు అవును. గనుక యోగ్యక్షేత్రమునందు తాను పుట్టి యోగ్యమయిన జన్మము గలవాడై యుండిన్ని - నీచపుక్షేత్రమున తాను తిరుగా నీచముస్త్ర పుట్టుకము వచ్చును గనుక తనజాతిస్త్రీని వివాహమాడవలెను తప్ప తనజాతికంటె తక్కువజాతిస్త్రీని వివాహమాడుటయును సంభోగించుటయును కూడదు॥

బ్రాహ్మణక్షత్రియులు శూద్రస్త్రీతో పొందిన చండాలత్వమును పొందుదురు బ్రాహ్మక్షత్రియవైశ్యశూద్రులు చండాలులతో పొందినట్లైతే చండాలత్వము వచ్చును యేజాతివారైనను తనజాతిగలస్వభార్యతో స్వభర్తతోను తప్పతనకంటెతక్కువజాతివారితో పొందుటమహాపాపము॥

శ్లో॥ సగోత్రాంసమానప్రవరాంకామతః। పరిణీయప్రజాముత్పాద్యగురుతల్పవ్రతంచరేత్॥

టీ॥ సగోత్రురాలినిన్నీ-సమానప్రవరురాలినిన్నీ- బుద్ధిపూర్వకముగా పెళ్ళియాడిసంతానమునుపుట్టించినయెడలగురుతల్పముకుచేసుకోవలసినప్రాయశ్చిత్తముచేసుకోవలెను -

శ్లో॥ తత్ప్రజాంచండాలేషు నిక్షిపేదకామతస్త్వబ్దకృచ్ఛ్రం ప్రజాయాంభారద్వాజసగోత్రాంతర్భావః॥

టీ॥ వాళ్ళకుపుట్టినసంతానమునుమాలవాళ్ళతో జేర్పవలయును, బుద్ధిపూర్వకముకాకుండాఅబుద్ధిపూర్వకముగా పెళ్ళిచేసుకున్నయెడలఅబ్దకృచ్ఛ్రవ్రతమును చేయవలెను, వాళ్ళకుపుట్టినసంతానమును భారద్వాజసగోత్రములో చేర్పవలెను॥

శ్లో॥ వివాహమాత్రే చాంద్రాయణవ్రతంచరేదిత్యాహభగవాన్బోధాయనః॥

టీ॥ సగోత్రురాలినివివాహముచేసుకొన్నంతమాత్రముచేతనేచాంద్రాయణవ్రతముఆచరింపవలయునని బోధాయనమహర్షి చెప్పెను॥

తనపిల్లలకు వివాహములు చేసుకోవడములో తనపిల్లనుయిచ్చేపిల్లవానియొక్కపూర్వోత్తరం తెలుసుకోకుండగాగాని- డబ్బుకుఆసించికక్కుర్తిపడిగాని - నీచపుపిల్లవానికియిచ్చినను తనజాతికంటే తక్కువజాతివానికియిచ్చినను తనపిల్లకుతగనికురూపిపిల్లవానికిగాని వరహీనునికిగాని యిచ్చినను- తనపిల్లదానికంటెయీడుతక్కువపిల్లవానికియిచ్చినను- ముసలివానికియిచ్చినను - తనపిల్లకువరసవావిలేనిపిల్లవానికియిచ్చినను - తనపిల్లవానికి వివాహముచేసుకునేపిల్లదానియొక్క పూర్వోత్తరం తెలుసుకోకుండగాగాని - డబ్బుకుఆశించికక్కుర్తిపడినీచపుపిల్లనుచేసుకున్నను - తనజాతికంటె తక్కువజాతిపిల్లనుచేసుకున్నను తనపిల్లవానికి తగనికురూపినిగాని తనపిల్లవానికంటెయీడుయెక్కువగల వరహీనతగలదానిని చేసుకున్నను - తనపిల్లవానికివరసకానిపిల్లనుచేసుకున్నను - తనకుయిట్లాటి


వరహీనపు పెళ్లి అయితే తనకు యెంత బాధకము వుండునో అలాగు చేతనపి
ల్లకూ యిట్లాటి వరహీనత గల వివాహము చేస్తే ఆ పిల్ల యావజ్జీవితమూ అం
తులేని దుఃఖముతో వుంటుంది గనుక - యిట్లాటి వివాహములు చేశినవారు
బ్రాహ్మణుని - స్త్రీని - శిశువుని చంపకుండానే బ్రహ్మహత్య స్త్రీహత్య శిశు
హత్యాది దోషములను పొందినవారై అనేక జన్మములు సిరిసంపత్తులు న
శించుచు మహారౌరవాది నరకములను పొందుతారు తన పిల్లను డబ్బుకు
ఆశించి కన్యావిక్రియముకు యిచ్చి వివాహము చేశినట్టయితే తన పిల్లయొ
క్క మాంసమును అమ్మినవారు గనుకనున్ను. తన గర్భవాసమున పుట్టిన
కుమారైకు అల్లునికి హాని చేశినవారు అవుతారు గనుకనున్ను కన్యావిక్రి
యముకు కొనుక్కొని వివాహము చేసుకున్న భార్యతో వైదిక యాగాది క
ర్మలు చేయుటకూడదు గనుకనున్ను - మేకలను గొర్రెలను గోవులను పెష్ల
నుకోసి మాంసము విక్రియము చేశి డబ్బు సంపాదించుకునే కసాయీవా
ళ్ళకన్నను కఠినదుర్మార్గులై పాపాత్ముడవును తన పిల్లను విక్రియము
కు అమ్మి సంపాదించుకున్న డబ్బున్ను వృద్ధిలోకి రాదు గనుకనున్ను అనేక జ
న్మములు దుఃఖపీడితులై శిరిసంపత్తులు నశింపుచుండును యిట్లాగున వివాహ
ములు చేశినవారికంటే కఠినదుర్మార్గులు పాపాత్ములు వుండరు గనుక అట్టి
వారలు గొడ్డువారలైనను మేలుగా వుండును - ఆడపిల్లగలవాళ్లను తిలుకి మ
కింద యిమ్మని సొమ్ము పుచ్చుకున్నాగాని ఆడపిల్లగలవాళ్లే యావత్తు ఖర్చ
లూ పెట్టి వివాహము చేయవలశినదనినాగానిన్ని మర్యాద వంశములో పు
ట్టినవాళ్లు బీదస్థితిలో వుండేయెడలను డబ్బు యిచ్చుకోలేక తన పిల్లకు వివా
హము కాదనే కారణమునుబట్టి అట్టివాళ్లకు ఆడపిల్లలు పుట్టితే తన మర్యాద
కాపాడుకునే నిమిత్తము ఆ పుట్టిన ఆడపిల్లలకు యేమైనా పెట్టిగాని పాలు
మొదలైనవి యివ్వకగాని హాని కలగచేతురు గనుక అత్తగారు మామగారు
తమకు కలిగిన మట్టుకు తమ పిల్లకుగాని తమ పిల్లవానికి గాని వారి సంతోష
ముకొద్దీ యేమి యిస్తారో అదే కోటిగుణితముగా సంతోషించవలెనుగాని
అది తప్ప పిల్లగలవారినిగాని పిల్లవాడుగలవారినిగాని యేమాత్రస్వల్ప
మైనను నిర్బంధనపరచి డబ్బు పుచ్చుకున్న పాపాత్మను బాధమకఠినా
త్ములు బ్రహ్మహత్య స్త్రీహత్య శిశుహత్య గోహత్యాది దోషములను పొంది
మహారౌరవాది నరకములను పొందడమే కాకుండా అనేక జన్మములయం
దు సిరిసంపత్తులు నశింపుచూ అనేక దుఃఖములను పొందుచుండును ॥

తానుమామూలుగా చేసుకుంటూవున్న సంబంధములుగాక ద్రవ్యముకొరకు కూతురిని తనతో సమానసాటికానిగొప్పవారితో గాని కొద్దివారితో గాని వివాహములు చేసుకొనుటకూడదు - అలా చేసుకుంటే తనక అఘమునకు అదిముంపు అవును ॥

ఒకనిపిల్లనుతనపిల్లవానికివివాహము చేయుచున్నను - ఒకనిపిల్లవానికితన పిల్లనుయిచ్చినను - వివాహమైనతరువాతతిరిగి విడిచి వేస్తేపోయేదికాదు గనుకనున్ను - తిరిగికూడవచ్చేదికాదుగనుకనున్ను బాగాయెదుటివారి పూర్వోత్తరజాతిమర్యాదగౌరవప్రతిష్ట సాంప్రదాయకములు పిల్లయొక్కయు-పిల్లవానియొక్కయు-రూపరేఖలున్నూగుణములు బాగాతెలుసుకోకుండా వివాహములు చేసుకోకూడదు-అలా తెలుసుకోక యోచించక త్వరపడి గానీద్రవ్యముకకక్కుర్తిపడిగాని- వివాహములు చేసుకున్నట్టయితే తెలియని వస్తువయినా అంతులేనినష్టమూ ఆపత్తులనుపొంది అంతులేనివిచారమును పొందుదురు - తనవంశము వున్నంతమట్టుకు అంతులేనివిచారమును పొందుచుందురు -

ఋతుమతితోవున్న స్త్రీ - యెవరినైనా ముట్టుకున్నను - తాంబూలము వేసుకున్నను - పుల్లముక్కలూ ముడుచుకొనినను యేవైనా తాకించినను మహాదోషము - యిద్దరుస్త్రీలు గర్భముతోవున్నవారు ఒకరినొకరుముట్టుకున్నట్టయితే మద్దివృక్షజన్మములువచ్చును ॥

గర్భిణితోవున్నస్త్రీగ్రహణవేళప్పుడుపుల్లముక్కలూ మొదలైనవితుంపితే ఆగర్భములోవున్నశిశువుకుయేఅవయవములకైనా మొర్రివచ్చును॥



10862